సంపుటి :02 సంచిక :232 పేజీలు :06

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people


సోమవారం 17, నవంబర్ 2025



## ఏసీబీ వలకు చిక్కిన డీటీ

- రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు
- ఇల్లెందు తాహసీల్‌లో పరిధిలో ఘటన

06




# డిసెంబర్‌లో లోకల్ ఎన్నికలు

- రెండో వారంలో స్థానిక ఎన్నికలకు షెడ్యూల్
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం
- కాంగ్రెస్ బీసీలకు 42% కోటా పార్టీ పరంగా ఇస్తుందా?
- లేదా.. ఇతర వ్యూహం ఏమైనా ఉందా అనే అంశంపై సందిగ్ధం


05

### మొదటి వారంలో ప్రజాపాలన వారోత్సవాలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 20 నెలలుగా పెండింగ్‌లో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలకు డిసెంబర్ నెలలో గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. అయితే, ఎన్నికలకు ముందే ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'ప్రజా పాలన వారోత్సవాలు' (డిసెంబర్ 1 నుంచి 9 వరకు) నిర్వహించాలని నిర్ణయించారు. ఈ వారోత్సవాలు పూర్తయిన వెంటనే, డిసెంబర్ రెండో వారంలో లోకల్ బాడీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయనున్నారు. గ్రామాల్లో పడకేసిన పాలన, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ తీసుకున్న ఈ నిర్ణయం, బీసీ రిజర్వేషన్లు, కాంగ్రెస్ వ్యూహం వంటి అంశాలపై ఆసక్తిని రేపుతోంది. – అక్షర దర్బార్, హైదరాబాద్

## మళ్లీ తెరమీదకు పీవీ జిల్లా

### మాజీ ప్రధాని పేరుపై ప్రతిపాదన



- పీవీ స్వస్థలం 'వంగర'కు దగ్గరగా హుజూరాబాద్
- పట్టణం జిల్లాకేంద్రం.. జిల్లాలో 15 వరకు మండలాలు
- కొద్దిరోజులుగా ఉమ్మడి జిల్లాలో చర్చోపచర్చలు
- జిల్లాకు అనుకూలంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- సానుకూలంగా రాష్ట్రప్రభుత్వం?

02

## బతుకులు బుగ్గి

### సౌదీ ఉమ్రా యాత్రలో పెను విషాదం

- మదీనా సమీపంలో బస్సును ఢీకొట్టిన ఆయిల్ ట్యాంకర్
- 45 మంది యాత్రికులు మృతి
- మృతులందరూ హైదరాబాద్ కు చెందినవారే
- వీరిలో ఒకే కుటుంబానికి చెందిన వారు 18 మంది
- మృత్యుంజయుడు ఒకేఒక్కడు..సోయబ్

02

ఉమ్రా యాత్ర కోసం సౌదీ అరేబియాకు ఇండియాకు వెళ్లిన యాత్రికులు యాత్ర ముగించుకుని వస్తుండగా, వారు ప్రయాణిస్తున్న బస్సు ఒక ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. మదీన నుంచి మక్కాకు తిరిగి వస్తున్న ఈ క్రమంలో ప్రమాదం సంభవించింది. ఘోర అగ్ని ప్రమాదంలో 45 మంది భారత యాత్రికులు సజీవ దహనమయ్యారు. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారు. మృతుల్లో 16 మంది హైదరాబాదీలు ఉండటం వారి కుటుంబాల్లో తీవ్రమైన విషాదాన్ని నింపింది. సోమవారం తెల్లవారుజామున ప్రమాదం సంభవించింది. జహీరాబాద్‌కు చెందిన సోయబ్ ఒక్కడే ప్రమాదం నుంచి సురక్షితంగా బయపడ్డాడు. ప్రమాదం సంభవించిన సమయంలో యాత్రికులు గాఢ నిద్రలో ఉన్నారని అక్కడి యంత్రాంగం ప్రాథమిక విచారణలో తేలింది. వీరంతా నవంబర్ 9న నగరంలోని 'అల్ మినా', 'అల్ మక్కా ట్రావెల్స్' ద్వారా మక్కాకు వెళ్లి ఉమ్రాలో ప్రార్థనలు పూర్తి చేసుకుని తిరిగి వస్తున్నారని తెలిసింది.

– అక్షరదర్బార్, హైదరాబాద్





## తెలంగాణ స్పీకర్‌కు డెడ్‌లైన్

- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాల్సిందే
- నాలుగు వారాల చివరి గడువు ఇచ్చిన సుప్రీం కోర్టు
- లేదంటే కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని స్పష్టీకరణ

05

# నంది పురస్కార్ అవార్డుల మహోత్సవం

అక్షరదర్బార్, హనుమకొండ: రక్ష సోషల్ వెల్ఫేర్ సొసైటీ వారి నంది అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం హనుమకొండలోని శ్రీ వారాహి హోటల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫ్రాంక్లిన్, కృష్ణారావు పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఫ్రాంక్లిన్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల నుంచి అనేక రంగాల్లో విశేష సేవలు అందించిన, వృద్ధులు, దివ్యాంగులు, అనాధలకు, ఆధ్యాత్మిక సేవా రంగాల్లో విశిష్ట కృషి చేసిన వారిని గుర్తించి వారిని సన్మానించుకొని నంది అవార్డులు అందజేశామని అన్నారు. బీసీ తెలంగాణ రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మజాదేవి మాట్లాడుతూ ఎన్జీవోలు సేవా దృక్పథం కలిగి ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం రక్షా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజర్ బోయిన స్వరూప ఆధ్వర్యంలో జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనేక రంగాల్లో సేవలందించిన వారిని గుర్తించి వారిని సన్మానించి నంది అవార్డులు అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని బీసీ ప్రజా సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు తురాయి రజిని అన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, రవీందర్, గణేష్, కరీముల్లా, కిషన్, సుకుమార్, రుక్మిణి, యేసుదాసు, రాష్ట్ర యాదవ పోరాట సమితి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అలిశెట్టి లక్ష్మీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 'మై జీడబ్ల్యూఎంసీ' యాప్ వాడండి

**: కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

అక్షరదర్బార్, వరంగల్: ఫిర్యాదుల సమర్పణకు మై జీడబ్ల్యూఎంసీ ఆప్‌ను వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు ఆదేశించారు. బల్దియా కార్యాలయంలో జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ 18, 19వ డివిజన్లలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులపై టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు గ్రీవెన్స్ హాల్‌కు రావలసిన అవసరం లేకుండా సమస్యలను ఆప్ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తప్పుగా నమోదైన అసెస్మెంట్ల కారణంగా 25 సార్లు పెనాల్టీ పడిన ఇళ్లపై మిషన్ మోడ్‌లో చర్యలు తీసుకుని బకాయి పన్నులు వసూలు చేయాలని ఆర్ఐలకు సూచించారు. నగరంలోని కమ్యూనిటీ హాల్‌లు పారదర్శకంగా పనిచేయాలని, నిరుపేదలకు అందుబాటు ధరల్లో లభించాలి అన్నారు. పెద్ద హాల్‌లను డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో ఉంచి ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ఈ సత్యనారాయణ, సీఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, విభాగాధికారులు పాల్గొన్నారు.



www.aksharadarbar.com
అక్షర దర్బార్ Voice of the people





# మళ్లీ తెరమీదకు పీవీ జిల్లా

- మాజీ ప్రధాని పేరుపై ప్రతిపాదన
- పీవీ స్వస్థలం 'వంగర'కు దగ్గరగా హుజూరాబాద్
- పట్టణం జిల్లాకేంద్రం.. జిల్లాలో 15 వరకు మండలాలు
- కొద్దిరోజులుగా ఉమ్మడి జిల్లాలో చర్చోపచర్చలు
- జిల్లాకు అనుకూలంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- సానుకూలంగా రాష్ట్రప్రభుత్వం?

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :**

రాష్ట్రంలో పాలనా వికేంద్రీకరణ, జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశాలు మరోసారి తెరపైకి వచ్చాయి. పాలన పరమైన సౌలభ్యంతోపాటు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గౌరవార్థం హుజూరాబాద్ జిల్లా కేంద్రంగా సుమారు 13 నుంచి 15 మండలాలతో 'పీవీ' జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ కొన్నేళ్ల నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉంది. హుజూరాబాదే ఎందుకు జిల్లాకేంద్రం చేయాలనే డిమాండ్ ఉందంటే ఆ ప్రాంతం పీవీ స్వస్థలమైన వంగరకు దగ్గరగా ఉండటమే కారణం. ఇదే డిమాండ్ సాధన కోసం 'పీవీ జిల్లా సాధన సమితి సభ్యులు' ఉద్యమిస్తున్నారు. ప్రస్తుత రవాణాశాఖ మంత్రి, కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎదుట పీవీ జిల్లా ఏర్పాటు డిమాండ్ పెట్టారు. వీరేకాక మరికొందరు పీవీ అభిమానులు కూడా పీవీ జిల్లా డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో ఈ అంశం చర్చోప చర్చలుగా జనాల నోళ్లపై నానున్నది.

### - సుముఖంగా ఎమ్మెల్యేలు?

జిల్లా ఏర్పాటుపై కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సుముఖంగానే ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కూడా జిల్లా అనుకూలంగా ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అజంజాహీ మిల్లు స్థలంలో నిర్మిస్తున్న వరంగల్ జిల్లా కలెక్టరేట్(ఐడీఓసీ)లోకి జీడబ్ల్యూఎంసీ కార్యాలయాన్ని తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, అలాగే ప్రస్తుతం జీడబ్ల్యూఎంసీ కార్యాలయం పనిచేస్తున్న భవనం స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తారనే చర్చ కూడా మొదలైంది.

### పరిపాలనా సౌలభ్యం

హుజూరాబాద్ పట్టణం ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల సరిహద్దుల్లో ఉంది. చుట్టుపక్కల జమ్మికుంట, వీణవంక, ఎల్కతుర్తి, కమలాపూర్, భీమదేవరపల్లి మండలాలకు సరిసమాన దూరంలోనూ ఉంటుంది. దీంతో ఆయా మండలాల ప్రజలు సులభంగా హుజూరాబాద్ చేరుకోగలుగుతారు. 2016లో జిల్లాల విభజన తర్వాత హుజూరాబాద్ చుట్టుపక్కల ఉన్న కొన్ని మండలాల ప్రజలు హనుమకొండ లేదా కరీంనగర్ జిల్లాకేంద్రాలకు వెళ్లడానికి సుదూర ప్రయాణం చేయాల్సి వస్తుంది. పీవీ జిల్లా ఏర్పడితే ప్రజలకు ఆ బాధ ఉండదు. జిల్లాకేంద్రం అతి చేరువలో ఉంటుంది. అలాగే పరిపాలనా సౌలభ్యాలు సైతం దగ్గరవుతాయి.

### - మండలాలు ఇవే..

2016లో నాటి ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజన శాస్త్రీయతకు దూరంగా ఉందనే విమర్శలు ఉన్నాయి. పరిపాలనా సౌలభ్యం కంటే రాజకీయ అవసరాలకే ఆ ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు లేదా పాత జిల్లాల హద్దులను మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది. దీనిలో భాగంగానే హుజూరాబాద్ జిల్లాకేంద్రంగా 'పీవీ జిల్లా' ఏర్పాటు తెరమీదకు వచ్చినట్లు తెలిసింది. హనుమకొండ జిల్లా పరిధిలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలు, కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ , శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట, ఇల్లంతకుంట, సైదాపూర్ , చిగురుమామిడి మండలాలు, కరీంనగర్_ పెద్దపల్లి జిల్లాల పరిధిలోని హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలు, కరీంనగర్ జిల్లాలోని శంకరపట్నం, సైదాపూర్, చిగురుమామిడి, భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాలు.. మొత్తం 13 నుంచి 15 మండలాలతో పీవీ జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది.

### - త్వరలో కీలక నిర్ణయం?

ప్రస్తుత ప్రభుత్వం జిల్లాల సంఖ్యను తగ్గించే లేదా హద్దులను మార్చే యోచనలో ఉన్నట్లు గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఈ చర్చకు మరింత బలం చేకూర్చింది. పీవీ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలకు కొందరు ప్రభుత్వ పెద్దలు కూడా మద్దతు పలకడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తుందని తెలిసింది. పీవీ నరసింహారావు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత కావడంతో ఆయన పేరుతో జిల్లా ఏర్పాటు చేస్తే రాజకీయంగానూ ప్రభుత్వానికి మైలేజ్ దక్కుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### - జిల్లాల విభజనపై విమర్శలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఉమ్మడి జిల్లాలను 33 జిల్లాలుగా పునర్వ్యవస్థీకరించారు. ఈ నిర్ణయం పరిపాలనా సౌలభ్యాన్ని పెంచినప్పటికీ, అనేక ప్రాంతాల సరిహద్దులు అశాస్త్రీయంగా మారాయని, కొన్ని జిల్లా కేంద్రాలు, మండలాల మధ్య దూరం పెరిగిందని విమర్శలు ఉన్నాయి. ఒకవైపు 2 లక్షల లోపు జనాభా ఉన్న జిల్లాలు ఉండగా, మరోవైపు 20 లక్షలకు పైగా జనాభా ఉన్న జిల్లాలు కూడా ఉండటం సమాన పాలనా ప్రమాణాలకు విరుద్ధమనే వాదన ఉంది. కొత్త జిల్లాల ఏర్పాటులో రాజకీయ ప్రాబల్యం కోల్పోకుండా చూసుకోవడం లేదా ప్రత్యర్థుల ప్రాధాన్యతను తగ్గించడమే లక్ష్యంగా జరిగిందనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. హుజూరాబాద్ లాంటి ప్రాంతాలు అన్ని అర్హతలు ఉన్నా అప్పటి రాజకీయ పరిస్థితుల కారణంగా జిల్లా కాలేదనే వాదన ఉంది. జిల్లాలతో పాటు మండలాలను సైతం అస్తవ్యస్తంగా విభజించడంతో ప్రజలకు అసౌకర్యం ఏర్పడిందని, రెవెన్యూ డివిజన్లు, మండలాల సంఖ్య భారీగా పెరిగినా, అధికార వికేంద్రీకరణ లక్ష్యం పూర్తిగా నెరవేరలేదనే అభిప్రాయం ఉంది.

# బతుకులు బుగ్గి

- సౌదీ ఉమ్రా యాత్రలో పెను విషాదం
- బస్సును ఢీకొట్టిన ఆయిల్ ట్యాంకర్
- 45 మంది యాత్రికులు మృతి
- మృతులందరూ హైదరాబాద్ కు చెందినవారే
- వీరిలో ఒకే కుటుంబానికి చెందిన వారు 18 మంది
- మృత్యుంజయుడు ఒకేఒక్కడు.. సోయబ్

అక్షరదర్బార్, హైదరాబాద్: ఉమ్రా యాత్ర కోసం సౌదీ అరేబియాకు ఇండియాకు వెళ్లిన యాత్రికులు యాత్ర ముగించుకుని వస్తుండగా, వారు ప్రయాణిస్తున్న బస్సు ఒక ఆయిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. మదీన నుంచి మక్కాకు తిరిగి వస్తున్న ఈ క్రమంలో ప్రమాదం సంభవించింది. ఘోర అగ్ని ప్రమాదంలో 45 మంది భారత యాత్రికులు సజీవ దహనమయ్యారు. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారు. మృతుల్లో 16 మంది హైదరాబాదీలు ఉండటం వారి కుటుంబాల్లో తీవ్రమైన విషాదాన్ని నింపింది. సోమవారం తెల్లవారుజామున ప్రమాదం సంభవించింది. జహీరాబాద్‌కు చెందిన సోయబ్ ఒక్కడే ప్రమాదం నుంచి సురక్షితంగా బయపడ్డాడు. ప్రమాదం సంభవించిన సమయంలో యాత్రికులు గాఢ నిద్రలో ఉన్నారని అక్కడి యంత్రాంగం ప్రాథమిక విచారణలో తేలింది. వీరంతా నవంబర్ 9న నగరంలోని 'అల్ మినా', 'అల్ మక్కా ట్రావెల్స్' ద్వారా మక్కాకు వెళ్లి ఉమ్రాలో ప్రార్థనలు పూర్తి చేసుకుని తిరిగి వస్తున్నారని తెలిసింది.

### - ఒకే కుటుంబంలో 18 మంది మృతి

సౌదీ ప్రమాదంలో హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి నసీరుద్దీన్ సహా 18 మంది కుటుంబ సభ్యులు ఈనెల 9న ఉమ్రా యాత్రకు వెళ్లారు. ప్రమాదంలో 18 మంది మృతిచెందారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు 18 మంది అంత్యక్రియలను సౌదీలోనే నిర్వహించనున్నట్లు మృతుల బంధువులు తెలిపారు.

### - పీఎం, సీఎం, ఇతర ప్రముఖుల దిగ్భ్రాంతి

దుర్ఘటనపై భారత ప్రధాని మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ.. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం సహాయక చర్యల నిమిత్తం, బాధితుల సమాచారం కోసం 80024 40003 అనే నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. మృతుల కుటుంబ బంధువులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు.

### - రూ.5 లక్షల చొప్పున పరిహారం

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. యుద్ధప్రాతిపదికన ఒక ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీ అరేబియాకు పంపించాలని నిశ్చయించింది. ఈ బృందానికి మంత్రి అజారుద్దీన్ నేతృత్వం వహిస్తారని తెలిసింది. బృందంలో ఎంఐఎం ఎమ్మెల్యే, మైనారిటీ విభాగం అధికారులు సైతం ఉంటారు. మృతదేహాలకు సౌదీలోనే అంత్యక్రియలు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# వరంగల్ పబ్లిక్ స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్



అక్షర దర్బార్, పరకాల: హనుమకొండలోని వరంగల్ పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన మోడల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. భూమి పొరల నిర్మాణం, వాటి లక్షణాలు, ప్రాముఖ్యత వంటి అంశాలను విద్యార్థులు పెద్దూరి ఆదిత్రి, నందిత, నేత్ర, శివాని, విశ్వాస్, బుష్రా వివరించారు. భూమి అంతర్భాగంపై విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు భూగర్భ పరిణామాలు, క్రస్ట్, మాంటిల్, కోర్ నిర్మాణాలపై స్పష్టమైన అవగాహన కల్పించాయి. విద్యార్థుల ప్రతిభను పరిశీలించిన ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టీచర్ బుష్రా, హౌస్ ఇంచార్జ్ శ్రీదేవి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. శాస్త్రీయ ఆవిష్కరణలు, జిజ్ఞాస పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని వారు తెలిపారు.

# స్వేరోస్ జిల్లా అధ్యక్షులుగా మంద మనోజ్



అక్షర దర్బార్, పరకాల: డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచన, ఆశయాలకు అనుగుణంగా 13 సంవత్సరాల క్రితం ఏర్పడిన స్వేరో సంస్థకు గత పది సంవత్సరాల నుండి పనిచేస్తూ స్వేరో ఉద్యమానికి నికార్సైన స్వేరో నాయకుడిగా వివిధ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తున్న పరకాల మండలం మాదారంకు చెందిన యువనాయకుడు మంద మనోజ్ ను రాష్ట్ర  ప్రధాన కార్యదర్శి దార మల్ల ప్రకాష్ కో కన్వీనర్ పుల్ల కిషన్ ల ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోనీ  ప్రకటించడం జరిగింది.





యజ్ఞంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి దంపతులు



యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దంపతులు



యజ్ఞంలో పాల్గొన్న చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి దంపతులు

# వైభవంగా మహా రుద్రయాగం

- శివ నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం
- భారీగా తరలివచ్చిన భక్తులు
- ఏర్పాట్లు చేసిన యాగ కమిటీ
- యాగంతో పరకాలలో ఆధ్యాత్మిక శోభ







యజ్ఞంలో పాల్గొన్న పరకాల ఆర్డీఓ నారాయణ, తహసీల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుష్మ దంపతులు

అక్షర దర్బార్, పరకాల: పరకాలలో భక్తి పారవశ్యంతో, వేదఘోషల నడుమ శ్రీ కుంకుమేశ్వర ఆలయ ప్రాంగణంలో మహా రుద్ర యాగ కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా రుద్రయాగం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హోమ క్రతువులో స్థానిక ఎమ్మెల్యే దంపతులు రేవూరి ప్రకాష్ రెడ్డి సునంద, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి చంద్రకళ దంపతులు , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, పరకాల ఆర్డీవో డాక్టర్ కే నారాయణ, తహసీల్దార్ విజయ లక్ష్మి,మున్సిపల్ కమిషనర్ కొడారి సుష్మ,  దంపతులతో పాటు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## కుంకుమేశ్వరుడికి ప్రత్యేక పూజలు

కార్యక్రమంలో భాగంగా ఉదయం కుంకుమేశ్వరుడికి రుద్రాభిషేకం, పంచామృత స్నానం, బిల్వార్చనలు నిర్వహించగా, విఘ్నాలు లేకుండా యజ్ఞం సాఫీగా సాగేందుకు వినాయక పూజ జరిపారు. ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి సంపత్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో 52 మంది వేదపండితులు సంప్రదాయబద్ధంగా హోమాలు, పూజా విధానాలు నిర్వహించారు. యజ్ఞమండపంలో 644 జంటలు ఒకేసారి మహా రుద్ర యాగంలో పాల్గొన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యజ్ఞాగ్నికి పూర్ణాహుతులు సమర్పిస్తూ భక్తులు శివదర్శనం చేసుకున్నారు. యజ్ఞం జరుగుతున్నంత సేపు "ఓం నమః శివాయ", "రుద్రం", "చమకం" ఘోషలతో వాతావరణం పవిత్రంగా మారింది. కార్యక్రమం సజావుగా కొనసాగేందు కు పరకాల ఏసీపీ సతీష్ బాబు ఆధ్వర్యంలో సీఐ క్రాంతి కు మార్, శాయంపేట సీఐ రంజిత్ రావు, నెక్కొండ సిఐ శ్రీ నివాస్ పర్యవేక్షణలో పోలీసు శాఖ రక్షణ ఏర్పాట్లు, మున్సిపాలిటీ పరిశుభ్రత చర్యలు, వైద్యసిబ్బంది అత్యవసర వైద్యసేవలు, అగ్నిమాపక సిబ్బంది భద్రతా చర్యలు చేపట్టి విశేష సేవలందించారు. స్థానిక స్వచ్ఛందసేవకులు చురుకుగా పాల్గొన్నారు. మహా రుద్రయాగంతో పరకాల ప్రాంత మంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్యక్రమంలో మహా రుద్రయాగ కమిటీ అధ్యక్షుడు ఎర్ర లక్ష్మణ్, ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు సమన్వయం చేస్తూ యాగాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.






## విద్యార్థి సంఘాలపై తీవ్ర వ్యాఖ్యలు సరికావు

**బీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు మంద సురేష్**

అక్షర దర్బార్, పరకాల: ప్రైవేట్ విద్యా సంస్థల యజమానులు విద్యార్థి సంఘాల నాయకులపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మడికొండ వరుణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ.. కొద్ది మంది చేసే పొరపాట్లను కారణంగా చూపి మొత్తం విద్యార్థి సంఘాల నాయకులపై ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తున్నాయని, అలాంటి సంఘాలపై “మాకు సంబంధం లేదు” అనే విధంగా యజమానులు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా విద్యార్థి సంఘాలపై చేసిన వ్యాఖ్యలను ప్రైవేట్ విద్యాసంస్థల యజమాన్యాలు వెనక్కి తీసుకోవాలని, వ్యాఖ్యలు చేసిన శ్రీనివాస్ వర్మ విద్యార్థి సంఘాల నాయకులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.



## కొమురయ్యకు నివాళి

అక్షర దర్బార్, చెన్నారావుపేట: చెన్నారావుపేట మాజీ ఎంపీపీ జక్కా అశోక్ తండ్రి మాజీ సర్పంచ్ జక్కా కొమురయ్య మృతి చెందారు. కాగా, విషయం తెలిసిన వెంటనే వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆయన నివాసానికి చేరుకుని కొమురయ్య పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన పడిదం మల్లయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను రాణాప్రతాప్ రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామెరొప్పుల శేఖర్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, జెడ్పీటీసి దుంకదువ్వ రంజిత్, మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల విజయ్‌కుమార్ రెడ్డి, ఏదరబోయిన వీరేంద్రనాద్, మరాఠీ ఉప్పలయ్య, మండల ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్, జిల్లా నాయకులు కొంకిస విఘ్నేష్, ఎర్ర రాజు, బానోత్ రమేష్, మెరుగు కుమార్, కాటి హరీష్, బానోతు నరేష్, భూక్య నరేష్, బాధవత్ సంతోష్, లావుడ్య శివ, బాధవత్ గణేష్, కోటగిరి నారాయణ, ఆవుల ప్రశాంత్, పొన్నాల నవీన్, నూనె శ్రీనాద్, లక్కిడి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం



అక్షర దర్బార్, నల్లబెల్లి: నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వృద్ధులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. అంగన్వాడి టీచర్ ఆవునూరి సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శతాధిక వృద్ధురాలు కదురు పుల్లమ్మతో పాటు ఊటుకూరి సరోజన, ఆసం చిలుకమ్మ, అంబాల సరోజన, కూస మల్లికాంబ, యాదగిరి సమ్మక్క, తాళ్లపల్లి రామక్కలకు సత్కారం చేశారు. వక్తలు మాట్లాడుతూ వృద్ధులను ఆదుకోవడం మనందరి బాధ్యత అని, వారి ఆరోగ్యాన్ని కుటుంబ సభ్యులు పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి స్వచ్ఛందంగా చీరలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసం చంద్రమౌళి, పంచాయతి కార్యదర్శి డాక్టర్ ఆర్. విష్ణు, ఏపీసీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయులు రాజన్ బాబు, కూస కొమురెల్లి, అనుముల రామచంద్రు, ఎరుకల జనార్ధన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# హాస్టల్లో సౌకర్యాలు నిల్..

- **కరెంటు, నీటి కొరత తో తీవ్ర ఇబ్బందులు..**
- **ఆందోళన బాట పట్టిన విద్యార్థినులు**
- **సమస్యలను ఉన్నతాధికాలకు నివేదిస్తాం : డీఈవో సిద్ధార్థ రెడ్డి**

అక్షర దర్బార్ వెంకటాపూర్ : విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు రాష్ట్ర ప్రభుత్వం వేస్తుంటే ములుగు జిల్లాలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలైన కరెంటు, నీరు, మెనూ ప్రకారం భోజనం అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తూ విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. రాత్రి వేళల్లో తమకు సెక్యూరిటీ లేకపోవడం, హాస్టల్ చుట్టూ కాంపౌండ్ లేక చీకట్లో భయంగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. మూడు నెలలుగా ఏఎన్ఎం లేక తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్లో నీటి సమస్య అధికంగా ఉందని బాత్రూములకు డోర్లు లేక నానా అవస్థలు పడుతున్నామని అన్నారు. విద్యార్థుల ఆందోళన పలు సామాజిక మాధ్యమాల్లో రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హుటాహుటిన హాస్టల్ కు చేరుకొని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వంట సిబ్బంది దురుసుతనం

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా అధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ వంట చేసే సిబ్బంది అధికారుల మాటలను పెడచెవిన పెడుతున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. తమకు సరిపడా భోజనం అందించడం లేదని, మరో మారు భోజనం కావాలని అడిగితే వంట చేసే సిబ్బంది తిడుతున్నారని విద్యార్థులు పేర్కొంటున్నారు. రాత్రి వేళలో తమకు అండగా ఉండాల్సిన నైట్ వాచ్ ఉమెన్ కూడా అందుబాటులో ఉండడం లేదని, తమతో దురుసుగా వ్యవహరిస్తోందని విద్యార్థులు వాపోయారు.

### హాస్టల్ ను సందర్శించిన అధికారులు

విద్యార్థుల ఆందోళన చేపట్టిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు, ఎస్సై రాజు హుటాహుటిన హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**: కలెక్టర్ రాహుల్ శర్మ**



అక్షర దర్బార్, భూపాలపల్లి : దూర ప్రాంతాల నుండి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజలు తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పిస్తున్నందున, వాటిని పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించిన కలెక్టర్, ప్రజలు తెలిపిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## సీఎస్ఐ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల ముందడుగు

అక్షర దర్బార్, పరకాల: కరీంనగర్ సీఎస్ఐ మిషన్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అడహాక్ కమిటీని ఏర్పాటు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ రమా జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాఠశాల పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

అడహాక్ కమిటీ చైర్మన్ గా హెచ్ఎం ఎబ్బి, ముఖ్య సలహాదారులుగా కే.జే. థామస్, ఓ. చంద్రశేఖర్, ఎం. జేమ్స్, కన్వీనర్ గా ఒంటేరు ప్రభాకర్, కో–కన్వీనర్ గా కాజీపేట రవీందర్, సెక్రటరీగా చొల్లేటి సునేందర్, కోశాధికారిగా బి. అశోక్, సలహాదారుగా ఒంటేరు చక్రి, కన్ స్ట్రక్షన్ కన్వీనర్లుగా బొచ్చు కళ్యాణ్, పాలకుర్తి తిరుపతి నియామకమయ్యారు. కన్వీనర్ ఒంటేరు ప్రభాకర్ మాట్లాడుతూ.. పాఠశాల 77 ఏళ్ల సేవా చరిత్రను కాపాడేందుకు పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం గర్వకారణమన్నారు. డిసెంబర్ 7న ఉదయం 11 గంటలకు తదుపరి అడహాక్ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. సమావేశంలో పూర్వ విద్యార్థులు బొచ్చు అనంతరావు, ఒంటేరు మధు, బొచ్చు శ్రీనివాస్, పాస్టర్ బొచ్చు ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వంలోనే సొంతింటి కల సాకారం



**: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

అక్షర దర్బార్, నల్లబెల్లి: ఇందిరమ్మ ప్రభుత్వంలోనే నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుతోందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన సట్ల ఐలమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయ్యింది. నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్మాణం పూర్తైన మొదటి ఇందిరమ్మ గృహానికి గృహప్రవేశం నిర్వహించగా, ఎమ్మెల్యే మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేద ప్రజల సొంతింటి ఆశ నెరవేరుతోందని, నియోజకవర్గంలో మొత్తం 3,750 ఇండ్లు మంజూరు అయ్యాయని, అవి వివిధ దశల్లో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# ములుగులో వ్యక్తి దారుణ హత్య

అక్షర దర్బార్, ములుగు ప్రతినిధి : ములుగు మండలం లాలాయిగూడెంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది. ఏటూరునాగారం గ్రామానికి చెందిన జాడి సమ్మయ్య (38), వృత్తి ఎలక్ట్రీషియన్, ఆదివారం ఉదయం లాలాయిగూడెంకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో అనుమానం వ్యక్తమైంది. సీఐ దారం సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సమ్మయ్య డబ్బుల విషయంలో లాలాయిగూడెం గ్రామానికి చెందిన సల్లూరి పవిత్ర, ఆమె తాత సల్లూరి సాంబయ్య, సల్లూరి అనసూర్యతో గొడవ జరిగింది. ఈ క్రమంలో ముగ్గురు కలిసి సమ్మయ్యను ఒక రేకుల షెడ్‌లో సిమెంట్ స్థంబానికి కట్టేసి దారుణంగా కొట్టినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం ఉదయం సమ్మయ్య గురించి బంధువులు విచారించగా, స్థానికులు వెళ్లి చూసేసరికి ఆయన మృతదేహం అక్కడే ఉండటం గుర్తించారు. సీఐ సురేష్, ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వరరావు, క్లూస్‌టీమ్‌లు ఘటనస్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. మృతుడి తమ్ముడు జాడి నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అల్పాహారం లేక పస్తులతోనే పాఠశాలకు..

- కల్వాల మోడల్ స్కూల్ హాస్టల్ లో సిబ్బంది నిర్లక్ష్యం
- చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్




అక్షర దర్బార్, కేసముద్రం: కేసముద్రం మండలం కల్వాల గ్రామంలోని మోడల్ స్కూల్ హాస్టల్‌లో సోమవారం ఉదయం విద్యార్థులకు సమయానికి అల్పాహారం అందక పస్తులతోనే పాఠశాలకు వెళ్లాల్సి వచ్చింది. హాస్టల్‌లో 50 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఉదయం 7.30 గంటలకు పెట్టాల్సిన అల్పాహారం 10.20 గంటలకే అందించడంతో విద్యార్థులకు ఆలస్యమైంది. ప్రిన్సిపాల్ విచారణలో కేర్‌టేకర్ నిర్లక్ష్యం కారణమని వెల్లడైంది. ఆదివారంనాడు కూడా కేర్‌టేకర్, ఏఎన్ఎం హాజరు కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం ఆహారం అందకపోవడం, బాధ్యతారహిత్యం పెరుగుతోందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేర్‌టేకర్, ఏఎన్ఎంలను విధుల నుంచి తప్పించాలని జిల్లా అధికారులను ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

అక్షర దర్బార్ Voice of the people
www.aksharadarbar.com
సోమవారం 17.11.2025
05

# డిసెంబర్ లో 'లోకల్' ఎన్నికలు

- మొదటి వారంలో ప్రజాపాలన వారోత్సవాలు
- రెండో వారంలో స్థానిక ఎన్నికలకు షెడ్యూల్
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం
- బీసీలకు 42% కోటాపై ఉత్కంఠ




అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలో స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీకాలం ముగిసి సుమారు 20 నెలలు కావొస్తుంది. అప్పటి నుంచి పల్లెల్లో పాలన పడకేసింది. గ్రామాల్లో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. దీంతో ఇక స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడెప్పుడు జరుగుతాయా.. అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మరోవైపు లోకల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అంశంపై రాష్ట్రప్రభుత్వం చేసిన బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇలాంటి సందర్భంలో రాష్ట్ర మంత్రివర్గం సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమై కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన వారోత్సవాలు నిర్వహించి, ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. వారోత్సవాల్లో కొత్త సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరణ, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి ప్రక్రియ చేపడతారు. ఇవి పూర్తయిన వెంటనే. రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అయితే.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను కేటాయిస్తుందా? లేదా? అధిష్ఠానానికి మరేదైనా వ్యూహం ఉందా? అనేది వేచి చూడాల్సి ఉంది. లోకల్ బాడీ ఎన్నికలను దశలవారీగా నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. మొదట సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత కొంత సమయం తీసుకుని ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయడం, తొలి విడత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ కావడం, తొలి విడత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం ఒకరోజు నామినేషన్లు కూడా స్వీకరించటం, కోర్టు తీర్పుతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిలిచిపోయిన విషయం తెలిసిందే. తాజాగా కేబినెట్ నిర్ణయంతో డిసెంబర్ లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయనే సమాచారం ఆశావాహులకు ఆనందం కలిగించింది.

# రేపు వరంగల్ కు హరీష్ రావు



అక్షరదర్బార్, వరంగల్: బీఆర్ఎస్ నేత ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మంగళవారం వరంగల్ నగరంలో పర్యటించనున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు ఆయన వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు చేరుకుంటారు. తమ పార్టీ నేతలతో కలిసి ఇక్కడ రైతులతో మాట్లాడతారు. సీసీఐ ఎల్1, ఎల్ 2, ఎల్ 3 పేరుతో కొన్ని మిల్లులు నడిపి కొన్ని మిల్లులను నడపటం లేదని, ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని జిన్నింగ్ మిల్లులు నడపాలని రాష్ట్ర ప్రభుత్వానికి, సీసీఐ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా అన్ని మిల్లులు నడపనందున తప్పని పరిస్థితుల్లో సోమవారం నుంచి సీసీఐ, ప్రైవేటు పత్తి కొనుగోళ్లను కాటన్ అసోసియేషన్ నిరవధికంగా నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హరీష్ రావు ఏనుమాముల మార్కెట్ ను సందర్శించనున్నారు. ఈ మేరకు సోమవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి టి.రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, గండ్ర వెంకటరమణారెడ్డి వివరాలను వెల్లడించారు.

# రాత్రి ప్రయాణాలు మానుకోవాలి

## వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్




అక్షరదర్బార్, హనుమకొండ: వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడంతో రాత్రి, తెల్లవారుజామున అవసరం ఉంటే తప్ప ప్రయాణాలు చేయవద్దని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. దట్టమైన పొగమంచు కారణంగా వీక్షణ సామర్థ్యం తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. వాహనాలను నిదానంగా నడపాలి, హెడ్‌లైట్లు లో బీమ్‌లో ఉంచాలి, ఫాగ్ లైట్లు ఉపయోగించాలని సూచించారు. అత్యవసరంగా బయలుదేరే ముందు వాహనాల బ్రేకులు, లైట్లు, టైర్లు తనిఖీ చేసుకోవాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం, ఓవర్‌టేకింగ్ నివారించాలని చెప్పారు.

# బాధితుడికి ఆర్థిక సాయం



అక్షర దర్బార్, నూగూరు (వెంకటాపురం) : వీరభద్రవరం గ్రామానికి చెందిన 12 ఏళ్ల సొలం అనన్య షుగర్ వ్యాధితో బాధపడుతూ చికిత్సకు ఖర్చులు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్ కలిసి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు.పేద కుటుంబాలకు గ్రామస్తులంతా అండగా నిలవాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని దాతలను అభినందించారు.

# తెలంగాణ స్పీకర్ కు డెడ్ లైన్

- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాల్సిందే
- నాలుగు వారాల చివరి గడువు ఇచ్చిన సుప్రీం కోర్టు
- లేదంటే కోర్టు ధిక్కారంగా పరిగణిస్తామని స్పష్టీకరణ



అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఆ తర్వాత పార్టీ ఫిరాయించిన వారి అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టు మరోసారి కీలక ఆదేశాలు జారీ చేసింది. అసెంబ్లీ స్పీకర్‌కు చివరి అవకాశం ఇచ్చింది. చ[illegible]లకు మరో నాలుగు వారాల గడువు ఇస్తున్నట్లు సోమవారం స్పష్టం చేసింది. ఈ గడువులోగా తుది నిర్ణయాన్ని ప్రకటించి తీరాలని ధర్మాసనం స్పష్టంగా ఆదేశించింది. లేకుంటే కోర్టు ధిక్కారంగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించింది. అనర్హత పిటిషన్లపై జూలై 31వ తేదీలోపు నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించింది. గడువు ముగిసినప్పటికీ స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో రెండు ధిక్కార పిటిషన్లను దాఖలు చేసింది. కోర్టు ఆదేశాలను అమలు చేయని స్పీకర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. పార్టీ మారిన ఆయా ఎమ్మెల్యేలపై తక్షణమే అనర్హత వేటు వేయాలని విజ్ఞప్తి చేసింది.

## - బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరాలు, పిటిషన్లు

ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం వారిపై అనర్హత వేటు వేయకుండా స్పీకర్ వ్యవహరించడం పట్ల బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. న్యాయ వ్యవస్థపై, రాజ్యాంగ నిబంధనలపై విశ్వాసం కోల్పోయేలా స్పీకర్ వ్యవహారం ఉందని ఆ పార్టీ భావించింది. బీఆర్ఎస్ పిటిషన్లు దాఖలు చేయడానికి ముందే, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించడం ఈ వ్యవహారంలో మరో ఆసక్తికర మలుపు. కోర్టు ఆదేశాల ప్రకారమే తాను అనర్హత ప్రక్రియను ప్రారంభించానని తెలిపారు. అయితే, ఫిరాయింపుల నిరోధక చట్టం కింద సమగ్ర విచారణ, ఇరు పక్షాల వాదనలు, పత్రాల పరిశీలన వంటి అంశాలు పూర్తి కావడానికి మరికొంత సమయం అవసరమని కోర్టును అభ్యర్థించారు. తద్వారా పరోక్షంగా కోర్టు ఆదేశాలను ఉల్లంఘించాలనే ఉద్దేశం తనకు లేదని స్పీకర్ వెల్లడించారు. కానీ, ప్రక్రియ పూర్తవడానికి కాలయాపన జరుగుతోందని వివరించే ప్రయత్నం చేశారు. ఈ రెండు పిటిషన్లపై ధర్మాసనం విచారణ చేపట్టింది.

## - పరిగణలోకి స్పీకర్ అభ్యర్థన

ఇరుపక్షాల వాదనలు, బీఆర్ఎస్ లేవనెత్తిన తీవ్ర అభ్యంతరాలు, ను పరిగణనలోకి తీసుకుంది. విచారణ అనంతరం తుది ఆదేశాలను జారీ చేసింది. స్పీకర్‌కు ఇది చివరి అవకాశంగా పేర్కొంటూ, పిటిషన్లపై తుది నిర్ణయం తీసుకోవడానికి మరో నాలుగు వారాల గడువును మంజూరు చేసింది. ఈ గడువులోగా తప్పనిసరిగా తుది నిర్ణయాన్ని ప్రకటించి తీరాలని స్పష్టం చేసింది. పిటిషన్లపై తదుపరి విచారణను కూడా నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఆ సమయానికి స్పీకర్ నిర్ణయాన్ని కోర్టు ముందు ఉంచాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా గడువును తప్పించుకున్న స్పీకర్‌కు మళ్లీ గడువు ఇవ్వడంపై న్యాయవర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఫిరాయింపుల నిరోధక చట్టం స్ఫూర్తిని కాపాడటంలో స్పీకర్ పాత్ర అత్యంత కీలకం. గతంలో కూడా ఇలాంటి కేసుల్లో సుప్రీంకోర్టు స్పీకర్‌కు గడువులు ఇవ్వడం, అవి తప్పడం సర్వసాధారణంగా మారింది. అయినప్పటికీ, ఈసారి ధర్మాసనం చివరి అవకాశం అనే పదాన్ని ఉపయోగించడం, నాలుగు వారాలకు తదుపరి విచారణను వాయిదా వేయడం గమనార్హం. మరి స్పీకర్ ఈసారి గడువును పాటిస్తారా? లేక మళ్లీ కొత్త అడ్డంకులు చూపిస్తారా? ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది.

## గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా

# విద్యార్థులకు రంగోలి పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేత

అక్షర దర్బార్, భూపాలపల్లి : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. కళాశాల ఆవరణలో జరిగిన రంగోలి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ డాక్టర్ రమణారావు విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, గ్రంథాలయ సందర్శనను అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథపాలకుడు డాక్టర్ ఆర్. కుమారస్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఏసీబీ వలకు చిక్కిన డీటీ

- రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడి
- ఇల్లెందు తాహసీల్ లో పరిధిలో ఘటన



అక్షరదర్బార్, ఇల్లెందు: సీజ్ చేసిన రేషన్ షాపును తెరిపించేందుకు లంచం అడిగి, బాధితుడి నుంచి లంచం తీసుకుంటూ ఓ డిప్యూటీ తహసీల్దార్ పట్టుబడ్డాడు. ఈ ఘటన సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో వెలుగు చూసింది. యాకుబ్ పాషా ఇల్లెందు తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. స్టాక్ తక్కువగా ఉందని మండలానికి చెందిన ఓ రేషన్ షాపును సీజ్ చేయగా, ఆ షాపు తిరిగి తెరిపించేందుకు అనుమతుల జారీకి ఆయన బాధితుడి నుంచి రూ.30 వేల లంచం డిమాండ్ చేశాడు. సమాచారం అందుకున్న ఏసీబీ డీఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం పక్కా ప్లాన్‌తో రూ.30 వేల లంచాన్ని అసిస్టెంట్ విజయ్ ద్వారా అడిగించి, అసోసియేషన్ అధ్యక్షు లు శబరీశ్ ద్వారా లంచం తీసుకుంటుండగా అధికారులు డీటీ పాషాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసులో డిప్యూటీ తహసీల్దార్ యాకుబ్ పాషాతో పాటు విజయ్, శబరీశ్, లంచం ఇస్తున్న వ్యక్తిని కూడా ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ అధికారులు సివిల్ సప్లై ఉద్యోగులను కూడా విచారించారు.



# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

అక్షర దర్బార్ శాయంపేట : హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాయంపేట మండలంలోని జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ, ఎంజేపీ (బాలురు), సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు)లో చదువుతున్న 301 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఇచ్చిన ప్యాడ్లను మండల విద్యాధికారి జి.భిక్షపతి, ప్రిన్సిపాల్ సుభాష్ చందర్, స్పెషల్ ఆఫీసర్ మాధవి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ భిక్షపతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

### భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైం : నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లు, ఐపీఓ ఆఫర్ల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. సోషల్ మీడియా ద్వారా "తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభాలు" అంటూ నకిలీ లింకులు పంపి మోసగాళ్లు వలవేస్తున్నారని తెలిపారు. మొదట చిన్న లాభం చూపించి, తర్వాత పెద్ద మొత్తాలు పెట్టాలని ఒత్తిడి చేసి చివరికి యాప్‌ను బ్లాక్ చేసి పరారవుతున్నారని చెప్పారు.

**జాగ్రత్తలు:**

ఐపీఓ పెట్టుబడులు ఎల్లప్పుడూ SEBI/ NSE/ BSE అధికారిక సైట్లలోనే చెక్ చేయాలి, తెలియని లింకులు, యాప్‌లు ఓపెన్ చేయరాదు, గ్యారంటీ రిటర్న్స్ పేరుతో వచ్చే ఆఫర్లను నమ్మరాదు, బ్యాంక్ వివరాలు, ఆధార్, పాన్, యూపీఐ చెల్లింపులు పంచరాదు, అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే 'గండ్ర' పరామర్శ





అక్షర దర్బార్ ,మొగుళ్లపల్లి: మొగుళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్ తండ్రి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా. మృతుడు సమ్మయ్య చిత్రపటానికి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన వెంట మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ డైరెక్టర్ , బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడిమల్ల రమేష్, దేవుని కుమార్ వడిదల జగ్గారావు బండారి రామస్వామి తోపాటు మొగుళ్ళపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. అదేవిధంగా మొగుళ్ళపల్లి గ్రామానికి చెందిన వల్లకొండ వీరన్న ఇటీవల అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా. మృతుడు వీరన్న చిత్రపటానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ డైరెక్టర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడిమల్ల రమేష్, దేవుని కుమార్ వడిదల జగ్గారావు బండారి రామస్వామి ఉన్నారు.

# గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి



అక్షర దర్బార్, ములుగు జిల్లా ప్రతినిధి : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థలో నాలుగో రోజు కవి సమ్మేళనం జరిగింది. కవులు, గాయకులు పాల్గొని గ్రంథాలయాల ప్రాముఖ్యతపై కవితలు, గేయాలు అందించారు. ఈ కార్యక్రమంలో కవులు కే. శ్రీనివాస్, రేలా విజయ్, ఎస్. అనిల్, డా. డి. సూరయ్య, బి. రాజు, వి. కుమారస్వామి, పి. రాజశేఖర్, కే. పోషన్న పాల్గొన్నారు. అలాగే సీనియర్ అసిస్టెంట్ నిఖిల్, గ్రంథపాలకులు సమ్మక్క, రాకేష్ మరియు గ్రంథపాటకులు హాజరయ్యారు.



# భూపాలపల్లిలో ఇండియా బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం

అక్షర దర్బార్, భూపాలపల్లి : భూపాలపల్లి మంజూరు నగర్‌లో ఇండియా బ్యాంక్ నూతన శాఖను కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ప్రజలకు ఆధునిక, వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు అందించాలని బ్యాంకు సిబ్బందిని సూచించారు. కొత్త శాఖ వలన రైతులు, వ్యాపారులు, సాధారణ ప్రజలకు ఆర్థిక లావాదేవీలు సులభమవుతాయని అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915